# క్రిస్మస్ సంబరాలు

**ఉమ్మడి జిల్లాలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనాలు**

- హోరెత్తిన యేసు నామ స్మరణ
- పాటి చర్చిలో జీఎంఆర్ సంబరాలు
- అలరించిన నృత్యాలు, నాటికలు



2



www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
సిరి
...People Voice
గురువారం, డిసెంబర్ 26, 2024 సంపుటి-1 సంచిక-15 పేజీలు - 4




## చరిత్ర సృష్టించిన మెదక్ జిల్లా రైతులు

- వీళ్లంతా మూడు రోజులపాటు ఢిల్లీలో నా అతిథులు
- రాబోయే రోజుల్లో సేంద్రీయ వ్యవసాయం విస్కృతి కి కృషి ఆవశ్యం
- సేంద్రియ వ్యవసాయం చేసే ప్రతి రైతు నా ప్రత్యేక అతిథి
- భారతదేశ రైతులు ప్రపంచంలోనే శ్రేష్టమైన రైతులుగా ఎదగాలి
- కృషి విజ్ఞాన కేంద్రాన్ని అభినందించిన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్

వివరాలు 3 లో



# కాంగ్రెస్ పేదల ప్రభుత్వం

## మెదక్ చర్చి తెలంగాణకే గర్వకారణం

- కరువులో ఆకలి తీర్చిన మహా కట్టడం
- ఆకలి తీర్చిన ఆలయ స్ఫూర్తిగా పథకాల అమలు
- భవిష్యత్తులో చర్చి అభివృద్ధికి మరిన్ని నిధులు
- ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన, క్రైస్తవులకు ప్రాధాన్యం
- ఏడాదిలో రూ. 21 వేల కోట్ల రైతు రుణమాఫీ
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మెదక్ జిల్లాలో పర్యటించిన సీఎం
- మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు
- ఏడుపాయల్లో రూ. 750 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ప్రపంచ గుర్తింపు పొందిన మెదక్ కేథడ్రల్ చర్చి తెలంగాణకే గర్వకారణం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని, మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మెదక్ చర్చిని సీఎం రేవంత్ రెడి సందర్శించారు. చర్చి నిర్వాహకులు రెడ్ కార్పెట్ వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించగా, ఇంచార్జి బిషప్ రెవరెండ్ రుబెన్ మార్క్, ప్రిస్బిటర్ ఇంచార్జి శాంతయ్య గురువులు ప్రార్ధన చేసి ఆశీర్వదించారు. చర్చి వీఐపీ రిజిష్టర్ లో సంతకం పెట్టిన అనంతం మత పెద్దలు, నిర్వాహకులు చర్చి నమూనాను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి సీఎం రేవంత్ రెడి మాట్లాడారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వం అని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. పనికి ఆహారం పథకం స్పూర్తితో.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. మునుముందు మెదక్ చర్చి అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

\- మెదక్ ప్రతినిధి, (సిరిన్యూస్)

వివరాలు 4 లో



## మహిళలను మోసం చేసిండ్రు

- అబద్ధాలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి
- మహాలక్ష్మి పథకం కింద రూ. 2500 ఏవి?
- తులం బంగారం అన్నవ్.. 18 ఏళ్లు నిండితే స్కూటీ అన్నవ్..
- రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు
- ఏడాదిలోనే అన్ని పథకాలు బంద్
- ఎమ్మెల్సీ కల్వకుంట కవిత

3

## సీఎం రేవంత్ కి ఘన స్వాగతం పలికిన నీలం మధు



# క్రిస్మస్ సంబరాలు





- హోరెత్తిన యేసు నామ స్మరణ
- పాటి చర్చిలో జీఎంఆర్ సంబరాలు
- అలరించిన నృత్యాలు, నాటికలు

## ఉమ్మడి జిల్లాలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనాలు

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం నాడు మెదక్ చర్చిలో శతాబ్ది ఉత్సవాలు, క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మెదక్ చర్చికి విదేశాల నుండే కాకుండా వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుండి భక్తజనం తరలివచ్చారు. చర్చిని సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ్మా, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రముఖులు హాజరై ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు.

- (సిరిన్యూస్ నెట్‌వర్క్)



### సంగారెడ్డి పట్టణంలో...

సంగారెడ్డిలో సీఎస్ఐ చర్చి సభ్యుల ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ చర్చి సభ్యులు ఆల్బర్ట్ సునీల్, ప్రవీణ్, జయకుమార్, జయభాస్కర్, జాన్ వెస్లీ చర్చి పాస్టర్ ఏపీనేజర్ రాజు, కాంగ్రెస్ నాయకులు తోపాజి అనంత కిషన్, కూన వేణు, కిరణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణంలోని అన్ని చర్చిలకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆదేశాల మేరకు తోపాజి అనంత కిషన్‌ఆధ్వర్యంలో కేకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శప్రాయమని తోపాజి అనంత కిషన్ పేర్కొన్నారు. అలాగే పోతిరెడ్డిపల్లి రాక్ చర్చిలో డీఆర్‌వో పద్మజారాణి, కాంగ్రెస్ నాయకుడు తోపాజి అనంత కిషన్ పాల్గొన్నారు.



- క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

కరుణామయుడు ఏసుక్రీస్తు బోధనలు, జీవితం ప్రతి ఒక్కరికి అనుసరనీయమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు మండలం పాటి గ్రామ చౌరస్తాలో గల మరనాత చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. విశ్వ శాంతిదూత, దేవుని కుమారుడు భూమి మీద అడుగు పెట్టిన శుభదినం అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ పరమత సహనం, దైవ చింతన అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ కుమార్, సీనియర్ నాయకులు వెంకటేష్, ధనరాజ్ గౌడ్, చర్చి నిర్వాహకులు భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.





### • చేగుంటలో..

చేగుంట మండలం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా భక్తులు చర్చిలలో వందలాదిగా వచ్చి దేవుని మహిమ పరిచారు. అనంతరం చర్చిలో ప్రత్యేక కార్యక్రమాలు చిన్నపిల్లలతో నాటికలు, డ్యాన్సులు, క్రిస్మస్ క్యారల్స్ భక్తులను ఎంతగానో ఆకర్షించాయి.

### • క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి చంద్రశేఖర్

క్రీస్మస్ పర్వదినం సందర్భంగా ఝురాసంగం మండల కేంద్రంలోని చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ పాల్గొని క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహిరాబాద్ పట్టణ అద్యక్షుడు కండెం నర్సింహులు,మండలల అధ్యక్షులు హన్మంత్ రావు పటేల్, మాజీ సర్పంచ్ పెంటయ్య, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ఖాజా మియా, మొయిజ్, ఇనాయత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### • కొల్చారంలో క్రిస్మస్ వేడుకలు...

క్రిస్టమస్ పండగను పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రమైన కొల్చారం, రంగంపేట, చిన్నఘనపూర్, పైతర, ఎనగండ్ల, వరిగుంతం తదితర గ్రామాలలో. క్రిస్మస్ సందర్భంగా చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. కొల్చారంలో రెండు చర్చిలలో ప్రత్యేక పూజలను నిర్వహించి ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఏసు ప్రభువుకు ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

### • కేకులు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు..

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోఉన్న వాసవి నగర్లో ఉన్న చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మూడో వార్డ్ కౌన్సిలర్ ఉల్వాలా మాధవి వెంకటేశం పాల్గొని కేక్ కట్ చేశారు, మరియు చర్చికి వచ్చిన క్రిస్టియన్ సోదరీ సోదరులకు బట్టల పంపిణీ చేశారు, అంతేకాకుండా చర్చి ఫాదర్ మాణిక్యం దంపతులకు శాలువాతో సన్మానించి క్రైస్తవులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డ్ కౌన్సిలర్ ఉల్వాల మాధవి వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ డిబి నాగభూషణం, మాజీ సర్పంచ్ శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు చాపల వెంకటేశం, నరసింహారెడ్డి, దాసరి దుర్గేష్, లక్ష్మణ్, రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

### • హత్నూరలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

క్రైస్తవులు పూజించే ఆరాధ్య దైవం ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలను బుధవారం మండల వ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారు జామునే పుణ్య స్నానమాచరించి నూతన వస్త్రాలు ధరించి భజన సంకీర్తనలతో ఏసు నామాన్ని స్మరిస్తూ గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వెళ్ళారు. సంఘస్తులు, పిల్లలు,పెద్దలు ప్రతి ఒక్కరూ చర్చిలకు చేరుకుని సాముహిక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు జీవిత చరిత్రను వివరిస్తూ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.











## ఉత్తమ ప్రతిభ కనబర్చాలి

### రాష్ట్రంలోనే మ్యాథ్స్ లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని

### అభినందించిన మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్ధిపేట, డిసెంబర్ 25(సిరిన్యూస్)** సిద్దిపేట నియోజకవర్గంలోని నారాయణరావు పేట మండలం జక్కాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న ఈర్ల సౌమ్య రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరిచింది.. ఇటీవల రాష్ట్ర స్థాయిలో తెలంగాణ మాథ్స్ ఫోరమ్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన మాథ్స్ టాలెంట్ టెస్ట్ లో 60 మార్కులకు 58 మార్కులు సాధించి రాష్ట్రం లో మొదటి స్థానం లో నిలిచింది. ఈ సందర్భంగా బుధవారం రోజున సిద్దిపేట లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని కల్సిన సౌమ్య ను హరీష్ రావు అభినందించారు శుభాకాంక్షలు తెలియజేశారు.. రాష్ట్రం లోనే సిద్దిపేట పేరు ను మంచి స్థాయి లో నిలబెట్టిన సౌమ్య మంచిగా చదువు కొని ఉన్నత చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి భవిష్యత్ లో ఉన్నతంగా ఎదగాలని పాఠశాల కు, తల్లి తండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అకాంక్షించారు.. ఈ సందర్భంగా గ్రామస్తులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.



## మాజీ ప్రధాని వాజపేయ్ శతజయంతి ఉత్సవాలు

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 25(సిరిన్యూస్)** సంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించి అటల్ జీ ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ జీ చెప్పిన మాటలు నేడు నరేంద్ర మోదీ నెరవేరుస్తున్నారని అన్నారు. నాడు వాజపేయ్ ఒక్క ఓటు తేడాతో ప్రధాని పదవిని కొల్పోయినా కూడా నిరాశ చెందకుండా మొక్క వోణి దీక్షతో మరోసారి ప్రధాని పదవిని చేపట్టి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదేల్లి రవీందర్ , జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, వెంకట నరసింహ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, జిల్లా కార్యదర్శి మందుల నాగరాజ్ , అగారెడ్డి, శ్రీనివాస్, ఎల్లయ్య , శంషాబాద్ రాజు, మీనా గౌడ్, బీజేవైఎం నాయకులు నరేన్ దేశ్ పాండే , మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన మెదక్ జిల్లా రైతులు

### కృషి విజ్ఞాన కేంద్రాన్ని అభినందించిన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్



**కౌడిపల్లి, డిసెంబర్ 25(సిరి న్యూస్)** మెదక్ జిల్లాలో 655 మంది రైతు కుటుంబాలు సేంద్రియ సేద్యం చేపట్టి దేశంలోనే చరిత్ర సృష్టించారని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పేర్కొన్నారు బుధవారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని తునికి గ్రామ శివారులో గల డాక్టర్ రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రకృతి సేంద్రియ రైతు సమ్మేళనం కార్యక్రమానికి గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ ఆర్ఎస్ఎస్ నేత భాగ్యయ్య కలిసి హాజరయ్యారు ముందుగా ఖుషి విజ్ఞాన కేంద్రంలో మొక్కలు నాటి పక్కనే ఏర్పాటు చేసిన సేంద్రీయ ఎరువులకు సంబంధించి స్టాల్స్ పరిశీలించారు అనంతరం కె వి కే లోని క్షేత్రాలను పరిశీలించారు అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ గ్రామం చిన్నది కాదని, తనకు మార్గదర్శకంగా పేర్కొన్నారు. ఈ గ్రామ రైతులు సేంద్రియ సాగులో తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి, మార్పు సాధించిందని కితాబు ఇచ్చారు. ఈ గ్రామ సేంద్రియ సాగు రైతులందరూ మూడు రోజుల పాటు ఢిల్లీలో తన స్వగృహానికి వచ్చి అతిథులుగా రావాలన్నారు. తనకు ఈ 655 మంది సేంద్రియ రైతులు, తునికి గ్రామ రైతులు ప్రత్యేక అతిథులని, వారిని మూడు రోజుల పాటు ఢిల్లీలో అతిథ్యం ఇస్తున్నానన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వికాసానికి, జై జవాన్ జైకిసాన్ నినాదంతో లాల్ బహుదుర్ శాస్త్రి, జై జవాన్... జై కిసాన్.... జై విజ్ఞాన్ నినాధంతో అటల్ జీ, జై జవాన్...జై కిసాన్.... జై విజ్ఞాన్... జై అనుసంధాన్ నినాదంతో మోదీ కృషి చేశారన్నారు. త్వరలో భారత్, జపాన్, జర్మనీ దేశాలను వెనక్కు నెట్టి ప్రపంచంలో మూడవ ఆర్థిక వ్యవస్థగా అవిర్భవించబోతుందన్నారు. 2001 సంవత్సరంలో అప్పటి ప్రధాని వాజ్‌పాయ్ నేతృత్వంలో కిసాన్ దివస్‌ను ప్రకటించారని, త్వరలో అత్యంత వైభవంగా రజతోత్సవం నిర్వహించుకోబోతున్నాంన్నారు. దేశంలోని 730 పై చిలుకు కృష్టి విజ్ఞాన కేంద్రాలు 150 ఐకార్ సంస్థలు ఈ ఉత్సవాల్లో పాల్గొనాలన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో రైతుల భాగస్వామ్యం ఉంటేనే దేశం పురోభివృద్ధి చెందుతుందన్నారు. ఇంధన, సహజ వనరులను అవసరం మేరకే వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ వ్యవస్థలో తమ గ్రామాల్లో పండించిన పండ్లు, కూరగాయలను యూనిట్‌గా ఏర్పాటు చేసుకుని అక్కడే విక్రయించుకోవాలని పిలుపునిచ్చారు. ఆ ప్రాంతంలోనే విక్రయించినట్లయితే.... ఆ ప్రాంత గ్రామీణ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందన్నారు. కృషి విజ్ఞాన కేంద్రాల్లో వేలాది సంఖ్యలో శాస్త్రవేత్తలు, తగిన ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ అనుకున్న రితీలో రైతులను నూతన పద్ధతులను వినియోగించుకునే విధంగా చైతన్య పరచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో దాదాపు 10కోట్ల మంది రైతులు ఉన్నారని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ ఫలాలు అందడం లేదని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు రైతులకు అందే విధంగా కెవికె వంటి సంస్థలు



భాధ్యత తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విద్యుత్ సబ్సిడీలపై ఆధారపడకుండా సోలార్ విద్యుత్ వినియోగించుకునే విధంగా రైతులను చైతన్యపరచాలని సూచించారు. భారత దేశ రైతులు సాగులో ప్రపంచంలోనే శ్రేష్టమైన రైతులుగా ఎదిగేందుకు కేవికేలు, ఐకార్‌లు కృషి చేయాలన్నారు. గాంధీ జీ స్వాదేశి నినాధ స్ఫూర్తితో ఫోకల్ ఫర్ లోకల్‌ను ప్రధాని మోదీ పిలుపునిచ్చారన్నారు. ప్రతి భారతీయుడు జాతీయ వాధం పై విశ్వాసంతో ఉండాల్ని ఉప రాష్ట్రపతి సూచించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నాగేష్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మహిళలను మోసం చేసింద్రు

- **ఎమ్మెల్సీ కల్వకుంట కవిత**



**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 25(సిరిన్యూస్)** ఎన్నికలకు ముందు మహిళలకు ఎన్నోహామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం క్రిస్మస్ వేడుకతోపాటు చర్చి శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... అధికారంలోకి రాగానే మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 2500, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, 18 సంవత్సరాలు నిండిన యువతులకు స్కూటీలు ఇస్తానని' చెప్పి ఇప్పటివరకు ఎందరికి ఇచ్చారంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనందున నెలకు 2 వేల చొప్పున 24 వేల రూపాయలు వెంటనే మహిళలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అమలు కానీ హామీలను ఇచ్చి రాష్ట్రంలోని అన్ని వర్గాల వారిని మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. మెదక్ చర్చి వేడుకల్లో పాల్గొన్న సీఎం క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్ట్ ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. గత సీఎం కేసీఆర్ హాయంలో బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్ ఇచ్చి అన్ని వర్గాల వారిని ఆదుకున్నాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త పథకాలు ఇవ్వకపోగా పాత పథకాలను ఎగవేసిన ఘనత సీఎంకు దక్కిందన్నారు. గత ప్రభుత్వ హాయంలో పరిపాలక సౌలభ్యం కొరకు నూతన జిల్లాల ఏర్పాటులో బాగంగా మెదక్ జిల్లాకు కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, మెడికల్ కళాశాలలు వచ్చాయన్నారు. అంతేకాకుండా మహిళలకు కేసీఆర్ కిట్లు ఇచ్చి మెరుగైన వైద్యం అందేవిధంగా చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మహిళల భద్రత పట్ల ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల రాష్ట్రంలో 40 శాతం క్రైమ్ రేట్ పెరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు శేరి శుభాష్ రెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ తో పాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మాల ఉద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశం

- **పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**

సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 25 (సిరి న్యూస్ ): సంగారెడ్డిలో డిసెంబర్ 1న మాలల సింహగర్జన ను విజయవంతం చేసినందుకు తెలంగాణ రాష్ట్రంలోని మాలల కు ప్రత్యేకంగా సంగారెడ్డి జిల్లా మాల మహానాడు ఉద్యోగ సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం నిర్వహించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సమావేశానికి హాజరుకాగా మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బి.జనార్ధన్, స్టడీ సర్కిల్ చైర్మన్ రామారావు, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు విజయరావు, దర్శన్, న్యాయవాది బి.రాజు, మొగులయ్య, దేవయ్య, దుర్గ ప్రసాద్, అశోక్, నర్సింలు, మోహన్, మల్లేశం, లక్ష్మయ్య, భూమి, శ్రీనివాస్, పి.మల్లేశం పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పేదల ప్రభుత్వం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 25(సిరిన్యూస్)**

రాష్ట్ర అభివృద్ధి కోసం చిత్తశుద్దితో పనిచేస్తూ ఇచ్చిన మాట ప్రకారం పేదల ఆకాంక్షను నేరవేర్చే విధంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నాడు. బుధవారం నాడు క్రిస్మస్, చర్చి శతాబ్ది వేడుకలను పురస్కరించుకొని ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి విచ్చేసి ఇంచార్జి బిషప్ రెవరెండ్ రూబెన్ మార్క్ జరిపిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చి నిర్మించిన చార్లెస్ వాకర్ పాస్నెట్ వారసులను కలిసి పలకరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ....తమ పరిపాలనలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ముఖసంతోషాలతో ఉండే విదంగా దేవుడు ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటూ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పేదల ప్రభుత్వం కొనసాగుతుందని, తమ ప్రభుత్వంలో ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 500 పంట బోనస్, 21 వేల కోట్ల రుణ మాఫీలతోపాటు అన్ని సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లను కూడా దళిత క్రైస్తవలతో పాటు అర్హులైన పేదలకు అందజేస్తానని హామీనిచ్చాయ. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలం ముందుకు నడిపించేందుకు అందరి సహకారం ఉండాలని కోరుతూ, అభివృద్ధి విషయంలో ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, సమిష్టి మంత్రివర్గ సహాయ సహకార్యాలతో నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వం ముందు కొనసాగుతుందన్నారు. ఎలాంటి అవాంతరాలు ఎదురైన ప్రభుత్వం అభివృద్ధి తగ్గేది లేదని ప్రజల శ్రేయస్సు తమకు ముఖ్యమన్నారు . గత సంవత్సరం ఎన్నికలకు ముందు పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చి మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు



చేపట్టిన తర్వాత చర్చికి వస్తానని bమాటఇచ్చి క్రిస్టమస్ వేడుకతోపాటు చర్చి శతాబ్ది ఉత్సవం రోజు రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. గతంలో క్రిస్టియన్ మిషనరీలు విద్యా, వైద్యలపై ఎంతో శ్రద్ధ చూపించే వారని అదే తరహాలో తమ ప్రభుత్వం కూడా ఆరోగ్యశ్రీ లాంటి పకాలతో ముందుకు కొనసాగడానికి స్ఫూర్తిదాయకమన్నారు. వంద సంవత్సరాల క్రితం అకలితో అలమటిస్తున్న సందర్భంగా ఈ చర్చి నిర్మాణం పనికి ఆహారపథకం కింద నిర్మించడంతో ఆ గొప్ప ఆలోచన ఎంతో మంది కడుపు నింపిందని అదే తరహాలో తమ ప్రభుత్వం ఉపాధి హామీని కొనసాగిస్తుందన్నారు. చర్చి నిర్మాణం జరిగి వంద వత్సరాలు గడిచినప్పటికీ ఎంతో కీర్తి ప్రతిష్టలతో ప్రపంచంలోనే గొప్పదిగా నిలిచిందని కొనియాడారు. తమ ప్రభుత్వానికి అందరి ఆశీర్వాదం ఉండి పది కాలాలపాటు కొనసాగాలని, తమ మంత్రివర్గానికి ఏసుప్రభువు ఆశీస్సులు ఉండాలని కోరారు. అనంతరం చర్చి అభివృద్ధికి 29కోట్ల రూపాయలు మంజూరి చేస్తూ పర్యాటక అభివృద్ధి పనులకు సహచర మంత్రులైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం చర్చి మత గురువులు సీఎం రేవంత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.





## సీఎంను కలిసిన శివంపేట మండల నాయకులు

**శివంపేట, డిసెంబర్ 25(సిరిన్యూస్)** మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శివంపేట మండల నాయకులు కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. శివంపేట్ మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

కౌల్చారం, డిసెంబర్ 25(సిరిన్యూస్):

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా కౌల్చారం మండలం చిన్నఘణపూర్ గ్రామ శివారులో ఏర్పాటు హెలీప్యాడ్ వద్ద రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ సమక్షంలో కౌల్చారం మండల కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు.



## సీఎం హోదాలో ఏడుపాయలకు...

ప్రత్యేక చాపర్‌లో జిల్లాలోని పాపన్నపేట మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాతను దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కొరకు 35 కోట్ల రూపాయల మంజూరు చేస్తూ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రోడ్డు మార్గంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సిఎస్ఐ చర్చికి చేరుకున్నారు. తొలిసారిగా ముఖ్యమంత్రి హోదాలో ఏడుపాయల వనదుర్గామాతను, మెదక్ చర్చిలను సందర్శించిన ఘనత సీఎం రేవంతి రెడ్డికి దక్కింది. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఎంపీలు రఘునందనరావు, సురేష్ శెట్కార్, ఎమ్మెల్యేలు లక్ష్మీ కాంతారావు, సంజీవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, చిముల మదన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా యాస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, ప్రెస్బిటరి ఇంచార్జ్ శాంతయ్య, జాయ్ మూర్రే, బాని తదితరులు పాల్గొన్నారు.



## నియోజక వరానికి నిధుల వరద

### సీఎం బంపర్ ఆఫర్ 750 కోట్లు కేటాయింపు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చొరవతో నిధులు రాక

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 25(సిరిన్యూస్)** మొట్ట మొదటిసారి సీఎం హోదాలో ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకున్న రికార్డు ఎనుముల రేవంత్‌రెడ్డికి దక్కింది. మొదటిసారి అమ్మవారి సన్నిధికి ప్రత్యేక చాపర్లో విచ్చేసిన ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికి శాలువతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తొలిసారి అమ్మవారిని దర్శించుకున్న సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ నియోజకవర్గ అభివృద్ధి కొరకై ఇప్పటికే పలుమార్లు ముఖ్యమంత్రితో నిధుల విషయంలో చర్చించడంతో ఏకంగా 750 కోట్ల రూపాయలను అభివృద్ధి కొరకై నియోజకవర్గానికి కేటాయించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో ఇందిరా మహిళ శక్తి భవనం కొరకై ఐదు కోట్లు, ఏడుపాయలలో బీటీ రోడ్డు, డివైడర్, హైమక్స్ లైట్లకొరకు 35 కోట్లు, గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణంకొరకై 45.32కోట్లు, ఆర్అండ్ బి రోడ్ల నిర్మాణం పనులకు గాను 7.44కోట్లు, చర్చి అభివృద్ధి కొరకై 29.18కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కొరకై 203 కోట్లు, స్వయంసహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ కోసం 100 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి కేటాయించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా, కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ , ఎంపీ రఘునందన్రావు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఎమ్మెల్యేలు లక్ష్మీ కాంతారావు, సంజీవరెడ్డిలతోపాటు మాజీ ఎమ్మెల్యే మెనంపల్లి హనుమంతరావు, మదన్ రెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్ తోపాటు అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన నీలం మధు

పటాన్ చెరు, (సిరిన్యూస్) సీఎం హోదాలో మెదక్ పట్టణానికి మొదటిసారి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ బుధవారం స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎంతో కలిసి ఏడుపాయల దుర్గామాత ను దర్శించుకున్నారు. వంద సంవత్సరాల వేడుకలు జరుపుకుంటున్న మెదక్ చర్చికి సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి వెళ్లి ప్రార్థనలు చేశారు. అనంతరం మెదక్ పట్టణంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో నీలం మధు పాల్గొన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



# వెలిమ జాతి కీర్తిని ఇనుమడింప చేసేలా

# స్వర్ణోత్సవ సంబురాలు

## అల్ ఇండియా అధ్యక్షుడు కృష్ణమనేని పాపారావు

- స్వర్ణోత్సవ సంబరాలను జయప్రదం చేయండి
- ఉత్సవాలు ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు
- ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ఉత్సవాలకు దేశం నలుమూలల నుంచి తరలి రావాలి





**సంగారెడ్డి డిసెంబర్ 25 (సిరి న్యూస్):** వెలిమ సంఘంను స్థాపించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ సంబురాలను నిర్వహించ నున్నట్టు అఖిల భారత వెలిమ సంఘం అధ్యక్షుడు కృష్ణమనేని పాపారావు తెలిపారు. సంబురాల నిర్వహణ సన్మాహక సమావేశం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తూంకుంట మున్సిపాలిటీ హకీంపేటలోని జూపల్లి బాలమ్మ వెలిమ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిమ సంఘం స్థాపించి 50 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మార్చి 9న స్వర్ణోత్స వాలను నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఉత్సవాలు ఘనంగా నిర్వ హించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఉత్సవాలకు రాష్ట్రం నలుమూల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వెలిమలు తరలిరానున్నారని తెలిపారు. వెలిమ జాతి కీర్తిని ఇనుమడింప చేసేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. పెద్ద సంఖ్యలో వెలిమలు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. గ్రామస్థాయిలో ఉత్సవాల నిర్వహణ సమాచారాన్ని చేరవేసి, విజయవంతానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులతో పాటు బెంగళూరు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్ష, కార్యదర్శులు, ఈసీ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.